Every week on Google+
Hangout with your heroes today
Google+
RSVP now



# 'శరత్' అన్వేషణలో 'నాట్స్'

అమెరికా: వాషింగ్టన్ డీసీలో అదృశ్యమైన గుంటూరు జిల్లాకు చెందిన ఎన్నారై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శరత్ పోతురాజు ఆచూకీ తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని నార్త్ అమెరికా తెలుగు సంఘం (నాట్స్) బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. షికాగోలోని టీసీఎస్‌లో పనిచేస్తున్న శరత్ గత నెల 31న అదృశ్యమైనట్లు తెలిపింది. న్యూజెర్సీలోని తన బంధువు శ్రీనివాస్ పీటీ కుటుంబంతో కలసి నయాగారా జలపాతాన్ని తిలకించేందుకు వెళ్లారు. అనంతరం తిరుగు ప్రయాణంలో వాషింగ్టన్ డీసీలో కొద్ది సేపు విశ్రాంతి కోసం విశ్రమించారు. ఆ సమయంలో శరత్ అదృశ్యమైయారు. శరత్ సెల్ ఫోన్ కూడా పనిచేయడం లేదు. అతన్ని ఎవరైన కిడ్నాప్ చేశారా? లేదా అతను ఎక్కడికైన వెళ్లాడా అనేది అర్థం కావడం లేదు. ఇప్పటికే శరత్ కనిపించకుండా పోయిన నేపథ్యంలో అమెరికాలో పోలీస్ కేసు నమోదు చేసినట్లు తెలిపింది. దీంతో అతడి ఆచూకీ కోసం స్థానిక పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు పేర్కొంది. యూఎస్‌లో ఎవరికైన శరత్ ఆచూకీ లభించిన నేపథ్యంలో వెంటనే నాట్స్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని నాట్స్ నిర్వాహకులు వెల్లడించారు. ఇప్పటికే శరత్ ఆచూకీ కోసం అతని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్రంగా గాలిస్తున్నారని నాట్స్ తెలపింది.

Advertisement
ఆర్య కొత్త కథ చెప్తున్నాడు!
Full Story ...

e-paper
click to download




More Headlines